# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# దేవుడు అబ్రాహాము ప్రేమను పరీక్షించుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus
Alastair P.

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Tammy S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2020 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


ఒకరాత్రి దేవుడు
అబ్రాహాముకు
ఒకవింతైన ఆజ్ఞను
జారీ చేశాడు.


అబ్రాహాము దేవుని
కంటే తన కుమారుని
ఎక్కువ ప్రేమిస్తున్నాడా
అని తెలిసికోవడానికి
పెట్టిన పరీక్ష అది.


“నీకుమారుడైన ఇస్సాకును తీసికొని
దహనబలిగా అర్పించు”
అని దేవుడు
ఆజ్ఞాపించాడు.
ఇస్సాకును
అర్పించడమా?

తన కుమారుని బలిగా అర్పించడమా?
అది అబ్రాహాముకు
ఎంతో కఠినముగా
అనిపించింది.
అతడు తన కుమారుణ్ణి
ఎంతో ప్రేమించాడు.



అయితే అది తనకు
అర్ధంకాకపోయినా
అబ్రాహాము దేవుని నమ్మడం
నేర్చుకున్నాడు.



ఉదయాన్నే ఇస్సాకును మరో ఇద్దరు
సేవకులను వెంట పెట్టుకుని బలి
అర్పించబోయే కొండ దగ్గరకు
ప్రయాణమయ్యాడు.



బయలుదేరేముందు దహనబలి కోసం అబ్రాహాము కొన్ని కట్టెలు చీల్చాడు.
అబ్రాహాము దేవునికి విధేయత చూపడానికి సిద్ధపడ్డాడు.




మూడు రోజుల
తర్వాత వాళ్ళు ఆ కొండను
సమీపించారు. “మీరు ఇక్కడే
ఉండండి, మేము
వెళ్ళి ఆరాధించి
మీ వద్దకు
తిరిగివస్తాం” ...


... అని అబ్రాహాము సేవకులకు
చెప్పాడు. ఇస్సాకు కట్టెలు
మోసుకెళ్ళాడు. అబ్రాహాము
నిప్పును దానితోపాటు
ఓకత్తిని కూడా
తీసుకెళ్ళాడు.

“దహనబలికి గొఱ్ఱెపిల్ల ఏది” అడిగాడు ఇస్సాకు. “గొఱ్ఱెపిల్లను దేవుడే ఇస్తాడు” అని అబ్రాహాము బదులిచ్చాడు.



సరిగ్గా దేవుడు కోరుకున్న స్థలానికి ఆఇద్దరూ
చేరుకున్నారు. అక్కడ అబ్రాహాము
ఒక బలిపీఠాన్నికట్టి దానిమీద
దేవునికి బలి అర్పించడంకోసం
దానిమీద కట్టెలు పేర్చాడు.



అబ్రాహాము ఎన్నో
బలిపీఠాలు కట్టాడు.
ఇది మాత్రం ఖచ్చితంగా
కటినమైనదైయుంటుంది.



అబ్రాహాము ఇస్సాకును కట్టివేసి తన ప్రియమైన కుమారుణ్ణి బలిపీఠం మీద పెట్టాడు. అబ్రాహాము నిజంగా దేవునిమాటకు లోబడి తన ప్రియమైన ఇస్సాకును, తన ఒక్కగానొక్క కొడుకుని బలి చేయబోతున్నాడా?




అవును!
అబ్రాహాము
పైకెత్తిన కత్తి తళుక్కున
మెరిసింది. తన గుండె
పగిలిపోతుండవచ్చు, కాని
తాను దేవునికి విధేయత
చూపాలని అబ్రాహాముకు
తెలుసు.



“ఆగు!” యెహోవాదూత పెద్దగా కేక వేశాడు. “నీవు దేవునికి భయపడతావని నాకు తెలిసింది.



నీవు నీ
ఒక్కగానొక్క
కుమారుణ్ణి నాకు
ఇవ్వకుండా
వెనుదీయలేదు.”



పొదలలో చిక్కుకున్న గొఱ్ఱెపిల్లను
చూసిన అబ్రాహాము ఇస్సాకు
కట్లువిప్పి అతనికి బదులుగా
గొఱ్ఱెపిల్లను అర్పించాడు.


“మానాన్న చెప్పినట్లే
దేవుడిచ్చాడని ఇస్సాకు తన
మనస్సులో అనుకొని
ఉంటాడు.”

తండ్రీ కొడుకులు పూజిస్తుండగా యెహోవాదూత అబ్రాహాముతో మాట్లాడాడు. “నీవు విధేయత చూపావు కనుక నీ సంతానమందు సమస్త జనములు దీవించబడుతారు.” ఒక రోజున అబ్రాహాము సంతానములోనే యేసు జన్మిస్తాడు.



అబ్రాహాము, ఇస్సాకు ఇంటికి తిరిగివచ్చారు. కొంతకాలం తర్వాత దుఃఖకరమైన సంగతి ఒకటి జరిగింది.



శారా చనిపోయింది. అబ్రాహాము తన భార్యను కోల్పోగా ఇస్సాకుకు తల్లి లేకుండా పోయింది.



భూస్థాపన కార్యక్రమం
అయిపోయిన తరువాత,
అబ్రాహాము తన ముఖ్యమైన
సేవకుణ్ణి ఇస్సాకుకు ...



... ఒక భార్యను
వెదకడంకోసం
పంపాడు. అబ్రాహాము
బంధువులలోనుండి ఇస్సాకుకు ...




... భార్యను
వెదకడానికి ఆ
సేవకుడు అబ్రాహాము వాళ్ళ
సొంతఊరుకు వెళ్ళాడు.

ఆ సేవకుడు దేవునిని ఒక సూచన అడిగాడు. “నా ఒంటెలకు  నీళ్ళు  ఇస్తానని చెప్పిన అమ్మాయే ఇస్సాకుకు సరియైన భార్య అవుతుంది” అని అనుకున్నాడు.



వెంటనే రిబ్కా ఆ ఒంటెలకు నీళ్ళు పోస్తానని చెప్పింది. ఆమె అబ్రాహాము బంధువులలో ఒకతె. దేవుడు తన ప్రార్ధనకు జవాబిచ్చాడని ఆ సేవకుడు గ్రహించాడు.



ఇస్సాకును పెండ్లి చేసుకోవడానికి రిబ్కా తన కుటుంబాన్ని విడిచివచ్చింది. తల్లిని పోగొట్టుకున్న ఇస్సాకును ఆదరించింది.



# దేవుడు అబ్రాహాము ప్రేమను పరీక్షించుట

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము 22-24

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ   మనలను స ృష్టించిన అద భ్భుతమై దేవుని గూర్చి తెలియచేస ్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుస ుకోవాలని కోరుకు ంటున్నా డ ు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమును, గ్రృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్గు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16